ప్రజాపక్షం

జిల్లా అనుబంధం

కరీంనగర్ సిరిసిల్ల పెద్దపల్లి జగిత్యాల నిర్మల్
ఆదిలాబాద్ మంచిర్యాల నిజామాబాద్ కామారెడ్డి

ఆదివారం | 07 జులై, 2024 | పేజీలు : 5


## ముఖ్యమంత్రిని కలిసిన జగిత్యాల ఎమ్మెల్యే



**ప్రజాపక్షం జగిత్యాల ప్రతినిధి :** తెలంగాణ రాష్ట్ర ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డిని శనివారం రోజున జగిత్యాల ఎమ్మెల్యే డా. సంజయ్ కుమార్ తన పుట్టిన రోజు సందర్భంగా మర్యాదపూర్వకంగా కలిశారు. ఈ సందర్భంగా నియోజకవర్గ అభివృద్ధి అంశాలపై చర్చించారు.

జగిత్యాల సమగ్ర అభివృద్ధికి సహకరిస్తానని ముఖ్యమంత్రి హామీ ఇచ్చారని, జగిత్యాల నియోజకవర్గ ప్రజల పక్షాన ముఖ్యమంత్రికి ధన్యవాదాలు తెలిపారు.

# కష్టాల్లో పంచాయతీ కార్యదర్శులు

### నిధులు రాక సొంత డబ్బు వెచ్చిస్తున్న వైనం
### కొన్ని నెలలుగా సపాయిలుకు అందని వేతనాలు
### పాలకవర్గాలు లేవు... ప్రత్యేకాధికారులు పట్టించుకోరు
### సర్వేల పేరుతో అదనపు భారం

**ప్రజాపక్షం/గంగాధరః** గంగాధర మండలంలో ఓ మహిళ కార్యదర్శి తాను విధులు నిర్వహించే గ్రామపంచాయతీలో నిధులు లేక ఇప్పటి వరకు రూ.1.70 లక్షలు తన స్వంత డబ్బులు ఖర్చుపెట్టానని ఆవేదన చెందుతోంది. ఈ దుస్థితి మండలంలో దాదాపు అన్ని గ్రామ పంచాయతీ కార్యదర్శులు అనుభవిస్తున్నట్లుగా తెలుస్తోంది. మండలంలో అత్యంత దయనీయ స్థితిలో ఉన్న ప్రభుత్వ ఉద్యోగాలు ఏవైనా ఉంటే అది ముందుగా పేర్కొనేది గ్రామ పంచాయతీ కార్యదర్శులేనని చెప్పుకునే పరిస్థితి నెలకొంది. జిల్లా పంచాయతీ అధికారులు, మండల పరిషత్ కార్యాలయ అధికారులు గ్రామ పంచాయతీలో ప్రతి ఆర్థికపరమైన పనుల నిర్వహణలో గ్రామ కార్యదర్శులపై ఒత్తిడి చేసి పనులు చేయకపోతే సస్పెన్షన్, షోకాజ్ నోటీలని బెదిరింపులకు గురిచేస్తూ పనులను చేయిస్తున్నారు. గ్రామ కార్యర్శిలపై వచ్చే ప్రతి నెల జీతంలో సగానికి పైగా వేతనాన్ని గ్రామ పంచాయతీ నిర్వహణలో ఖర్చులు చేస్తూ అత్యంత దయనీయ స్థితికి దిగజారిపోయారు. సర్పంచుల పదవీ కాలం ముగిసినప్పటి నుంచి గ్రామ పంచాయతీ ఆర్థిక భారం మొత్తం కార్యదర్శుల భుజస్కందాలపై పడింది. కొత్తగా ఏర్పడిన చిన్న గ్రామ పంచాయతీ కార్యదర్శుల పరిస్థితి మరింత దారుణం. ఈ ఆర్థిక భారంతో పాటు అధికారులు అప్పగిస్తున్న సర్వేలతో అదనపు భారం మోస్తున్నారు. దాదాపు ఏడెనిమిది నెలలుగా సపాయి కార్మికులకు జీతాలు రాకపోవడంతో వారిని బతిమిలాడి పనిచేయించుకుంటున్న పరిస్థితి నెలకొంది. పంచాయతీ పాలకవర్గాలు లేక ఇప్పటికే ఆరు నెలలు కావస్తోంది. ప్రత్యేకాధికారులు ఉన్నారంటే ఉన్నారనట్లుగానే ఉంది. కేంద్ర రాష్ట్ర ప్రభుత్వాల నుంచి రావాల్సిన నిధులు నిలిచిపోయాయి. దీంతో పంచాయతీ నిర్వహణ అస్తవ్యస్తంగా తయారయ్యింది. గ్రామ సర్వతోముఖాభివృద్ధికి కథానాయకుడై నడిపించాల్సిన కార్యదర్శి ప్రస్తుతం కష్టాల్లో ఉండడంతో అభివృద్ధిపై దృష్టిసారించేది ఎవరు అనేది ప్రశ్నార్థకంగా మిగిలింది.




### నేతన్నల సమస్యలు
## ప్రభుత్వం దృష్టికి తీసుకువెళ్తాం..



### కలెక్టర్ సందీప్‌కుమార్ ఝా

**ప్రజాపక్షం/రాజన్నసిరిసిల్లా :** రాజన్నసిరిసిల్లా జిల్లాలోని నేతన్నల సమస్యలు ప్రభుత్వం దృష్టికి తీసుకువెళ్తామని జిల్లా కలెక్టర్ సందీప్‌కుమార్ ఝా తెలిపారు.శనివారం పవర్‌లూం సమస్యలపై చర్చించేందుకు జిల్లా సమీకృత కార్యాలయంలో పరిశ్రమ యజమానులు,ఆసాములు,కార్మికులతో సమావేశం చేనేత జౌళి శాఖ అద్వర్యంలో నిర్వహించారు.కార్మికుల ఉపాధి.విద్యుత్ సబ్సిడి ఇవ్వాలని,పాత బకాయిల మాఫి,బతుకమ్మ చీరల బకాయిలు విడుదల చేయాలని కామన్‌ఫెసిలిటేశన్ నంబర్ ఏర్పాటు చేయాలని,క్లాత్ ప్రాసెసింగ్ యూనిట్లు పెట్టాలని,యువతకు ఆధునిక టెక్నాలజి పై శిక్షణ ఇప్పించాలని,యారన్ బ్యాంక్ ఏర్పాటు చేయాలని,విద్యుత్ బిల్లులు మాఫిచేయాలని నూతన క్లాత్ ఉత్పత్తులు ఆర్డర్లు ప్రభుత్వం ఇవ్వాలని కోరారు.అనంతరం జిల్లా కలెక్టర్ సందీప్‌కుమార్ ఝా మాట్లాడారు.నేత కార్మికుల సమస్యలపై చర్చించిన అంశాలు ప్రభుత్వం దృష్టికి తీసుకువెళ్తామని అన్నారు.పరిశ్రమలో వచ్చిన సమస్యలు పరిష్కరిస్తామన్నారు.మరో సమావేశం ఏర్పాటు చేసి భవిష్యత్ కార్యచరణ నిర్ణయిస్తామని చెప్పారు.పరిశ్రమను యధావిధిగా కొనసాగించాలని కోరారు.సమావేశంలో చేనేత జౌళి శాఖ ఆర్‌డీడీ రాఘవరావ్,ఏడి సాగర్,పరిశ్రమ యజమానులు,ఆసాములు,కార్మికులు, పాల్గొన్నారు.

### వనమహోత్సవంలో పాల్గొన్న
## జుక్కల్ ఎమ్మెల్యే లక్ష్మీ కాంతారావు

**ప్రజాపక్షం/నిజాంసాగర్ః** తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం నూతనంగా, ప్రతిష్మాత్మకంగా చేపట్టిన వన మహోత్సవ కార్యక్రమంలో జుక్కల్ ఎమ్మెల్యే తోట లక్ష్మీ కాంతారావు శనివారం పాల్గొన్నారు. నిజాంసాగర్ మండలంలోని మంగ్లూరు గ్రామంలో అటవీశాఖ అధికారులతో కలిసి ఈ కార్యక్రమంలో పాల్గొన్న ఎమ్మెల్యే మొక్కలు నాటి వాటికి నీటిని పోశారు. అనంతరం ఆయన మాట్లాడుతూ ప్రతీ ఒక్కరు తమవంతు భాద్యతగా మొక్కలు నాటి తరిగిపోయిన అడవులను తిరిగి పెంచాలని సూచించారు. అనంతరం అటవీశాఖ అధికారులతో కలిసి జన్మదిన వేడుకలు జరుపుకున్నారు. అధికారులు ఎమ్మెల్యేచే కేకు కట్ చేయించి ఎమ్మెల్యేకు తమ శుభాకాంక్షలు తెలియజేశారు.





# మత్తు పదార్థాలకు దూరంగా ఉండాలి

**ప్రజాపక్షం/నిజామాబాద్ :** భవిష్యత్తును అంధకారంగా మారుస్తూ జీవితాన్ని నాశనం చేసే మత్తు పదార్థాలు, మాదకద్రవ్యాలకు ప్రతిఒక్కరూ దూరంగా ఉండాలని రాష్ట్ర హైకోర్టు జడ్జీ, తెలంగాణ రాష్ట్ర న్యాయ సేవాధికార సంస్థ ఎగ్జిక్యూటివ్ చైర్మన్ సుజోయ్ పాల్ హితవు పలికారు. ప్రత్యేకించి ఉజ్వల భవిత కలిగిన విద్యార్థులు మత్తు పదార్థాల వైపు మళ్లకుండా తమ లక్ష్యం దిశగా అకుంఠిత దీక్షతో ముందుకు సాగాలని పిలుపునిచ్చారు. జిల్లా న్యాయ సేవాధికార సంస్థ ఆధ్వర్యంలో శనివారం సమీకృత జిలాత్ల కార్యాలయాల సముదాయంలోని సమావేశ మందిరంలో మత్తు పదార్థాలు, మాదకద్రవ్యాల నిర్మూలన అంశంపై అవగాహన సదస్సు నిర్వహించారు. జస్టిస్ సుజోయ్ పాల్ ముఖ్య అతిథిగా విచ్చేయగా, హైకోర్టు జడ్జీ శ్రీసుధ, రాష్ట్ర న్యాయ సేవాధికార సంస్థ సభ్య కార్యదర్శి పంచాక్షరి, జిల్లా సెషన్స్ జడ్జీ సునీత కుంచాల, కలెక్టర్ రాజీవ్‌గాంధీ హన్మంతు, నార్కోటిక్ కంట్రోల్ బ్యూరో హైదరాబాద్ జోనల్ డైరెక్టర్ సచిన్ గోర్పడే, సీపీ కల్మేశ్వర్ తదితరులు పాల్గొనగా జస్టిస్ సుజోయ్ పాల్ మాట్లాడారు. తాము చదువుకునే రోజుల్లో విద్యార్థుల ఆత్మహత్యలు ఉండేవి కావని, డ్రగ్స్ అనే పదమే వినిపించేది కాదన్నారు. నేడు అనేక మంది విద్యార్థులు డ్రగ్స్‌కు అలవాటుపడి మానసిక కుంగుబాటుకు లోనవుతూ బలవన్మరణాలకు పాల్పడుతుండటం ఆందోళన కలిగించేలా మారిందన్నారు.ఈ సందర్భంగా మత్తు పదార్థాల వల్ల కలిగే దుష్ప్రభావాలు వాటికి దూరంగా ఉండేందుకు అనుసరించాల్సిన పద్ధతులు, డ్రగ్స్ వినియోగం, వాటిని కలిగి ఉండటంతో ఎదుర్కోవల్సి వచ్చే శిక్షలు తదితర అంశాలపై నార్కోటిక్ కంట్రోల్ బ్యూరో హైదరాబాద్ జోనల్ డైరెక్టర్ సచిన్ గోర్పడే పవర్ పాయింట్ ప్రజంటేషన్ ద్వారా సవివరంగా తెలియజేశారు. డ్రగ్స్ శారీరక, మానసిక దౌర్భల్యతను కలిగించడమే కాకుండా సమాజానికి కూడా ఎంతో హానికరంగా మారాయన్నారు. కాగా జిల్లా న్యాయ సేవాధికార సంస్థ ఆధ్వర్యంలో చేపడుతున్న సామాజిక కార్యక్రమాలపై జిల్లా జడ్జీ సునీత కుంచాల వివరించారు. ఈ సదస్సులో న్యాయాధికారులు వివిధ పాఠశాల, కళాశాలల విద్యార్థులు ఆయా శాఖల అధికారులు, స్వచ్ఛంద సంస్థల ప్రతినిధులు పాల్గొన్నారు.

## న్యాయవాదుల నూతన చట్టలపై అవగాహన కలిగి ఉండాలి

**ప్రజాపక్షం/నిజామాబాద్:** న్యాయవాదులు నూతన చట్టాలపై అవగాహన కలిగి ఉండాలని హైకోర్టు మాజీ జస్టిస్ పి.ప్రకాష్‌రావు అన్నారు. శనివారం ప్రైవేట్ కార్యక్రమానికి విచ్చేసిన హైకోర్టు మాజీ జస్టిస్ పి.ప్రకాష్‌రావును జిల్లా బార్ అసోసియేషన్ అధ్యక్షులు జగన్మోహన్‌గౌడ్ ఆధ్వర్యంలో ఆర్అండ్‌బి గెస్ట్‌హౌస్‌లో మర్యాదపూర్వకంగా కలిసి మాట్లాడారు. న్యాయవాదులకు నూతన చట్టాలపై సెమినార్లు నిర్వహించాలన్నారు. పలు న్యాయవాదుల సమస్యలపై చర్చించడం జరిగింది. కార్యక్రమంలో సీనియర్ న్యాయవాదులు కృపాకర్‌రెడ్డి, వాల్గోట్ రవీందర్, మానిక్ రాజు, వెంకటరమణగౌడ్ కలిసారు.

## వాహన పార్కింగ్ ద్వారా మున్సిపల్‌కు రూ.30.20లక్షలు ఆదాయం



**ప్రజాపక్షం/ధర్మపురి:** జగిత్యాల జిల్లా ధర్మపురి మున్సిపాలీటికి శనివారం నిర్వహించిన వాహన పార్కింగ్ వేలం పాట ద్వారా రూ.లు 30లక్షల 20వేల ఆదాయం సమకూరింది. పురపాలక సంఘం కార్యాలయంలో మున్సిపల్ వైస్ చైర్మన్ ఇందారపు రామయ్య, కమిషనర్ ఎం. శ్రీనివాస్ రెడ్డిల ఆధ్వర్యంలో నిర్వహించిన వాహన పార్కింగ్ కోసం జరిగిన వేలం పాటలో ఎస్. మణితేజ రూ.లు 30.20 లక్షలకు (31 మార్చి 2025 వరకు) హక్కులను దక్కించుకున్నాడు. అదే విధంగా మున్సిపల్ కాంప్లెక్స్‌లోని 4 షాపులలో 1వ దుకాణానికి జరిగిన వేలం ద్వారా ఏడాది కాల పరిమితితో రూ.లు 66వేలు ఆదాయం వచ్చినట్లు కమిషనర్ తెలిపారు. కాంప్లెక్స్‌లోని మరో మూడు దుకాణాలకు, మేకల మండి హక్కుల కోసం మళ్లీ వేలం నిర్వహిస్తామని కమిషనర్ శ్రీనివాస్ రెడ్డి తెలిపారు. మున్సిపల్ కౌన్సిలర్లు,కో ఆప్షన్ సభ్యులు పాల్గొన్నారు.

## ఘనంగా ప్రపంచ జూనోసిస్ డే..



**ప్రజాపక్షం / ధర్మపురి :** ధర్మపురి పట్టణంలోని మున్సిపల్ కార్యాలయం ఆవరణలో శనివారం ప్రపంచ జూనోసిస్ డే కార్యక్రమాన్ని ఘనంగా నిర్వహించారు. పశు వైద్యాధికారి డా. రాజేందర్ రెడ్డి ఆధ్వర్యంలో డా. సునీల్ నిర్వహించిన కార్యక్రమానికి మున్సిపల్ చైర్‌పర్సన్ సంగి సత్తమ్మ, కమిషనర్ శ్రీనివాస్ రెడ్డి తదితరులు హాజరయ్యారు. ఈ సందర్భంగా డా. రాజేందర్ రెడ్డి, లూయిస్ శాస్త్రవేత్త యాంటీ రేబిస్ టీకాను ఒక మనిషికి విజయవంతంగా ప్రయోగించిన జూలై 6 సందర్భంగా జంతువులు, మనుషుల మధ్య సంక్రమించే వ్యాధుల గూర్చి వివరించారు. జంతువుల్లో సుమారు 150 పైగా జూనోసిస్ వ్యాధులుంటాయి. వీటిలో రేబిస్(కుక్క), ఆంథ్రాక్స్, టిబి(గొర్లు, మేకలు, ఆవులు), బర్డ్‌ఫ్లూ(కోళ్లు) తదితర వాటి గురించి వివరించారు. అదే విధంగా ఇటీవల కొత్తగా ఉద్భవిస్తున్న వ్యాధులైన నిఫా వైరస్ వ్యాధి, కోవిడ్ 19 లాంటివి జంతువులలో సంక్రమిస్తున్నాయని వివరించారు. జంతు సంబంధిత పదార్థాలను ముట్టినప్పుడు చేతులు, కాళ్లను డిటర్జంటుతో శుభ్రం చేసుకోవాలని సూచించారు. వ్యాధుల్లో అతి ప్రమాదకరమైన రేబిస్ వ్యాధి రాకుండా 58 పెంపుడు కుక్కలకు ఉచితంగా యాంటి రేబిస్ టీకాలను వేశారు. అనంతరం లయన్స్ క్లబ్ ఆధ్వర్యంలో డాక్టర్లను శాలువాలతో సన్మానించారు. ఈ కార్యక్రమంలో నాయకులు, మున్సిపల్, వెటర్నరీ సిబ్బంది పాల్గొన్నారు.

## ప్రతిఒక్కరూ చెట్లు నాటాలి



**ప్రజాపక్షం/నిజామాబాద్ :** ఏక్ పేడ్ మాకే నామ్ (తల్లి పేరు ఒక చెట్టు)న ప్రతిఒక్కరూ చెట్లు నాటాలని భారతీయ జనతా పార్టీ రాష్ట్ర ఉపాధ్యక్షులు యెండల లక్ష్మీనారాయణ అన్నారు. శనివారం స్థానిక శ్రీనగర్‌లో 40 డివిజన్‌లో బూత్ నెంబర్ 53 లో వనమహోత్సవ కార్యక్రమం నిర్వహించి మాట్లాడారు. శ్యాంప్రసాద్ ముఖర్జీ జనసంఘ స్థాపకుడని, భారతీయ జనతా పార్టీకి మూలమైన జన సంఘ స్థాపకుడన్నారు. కార్యక్రమంలో బీజేపీ ఓబీసీ మోర్చా రాష్ట్ర అధికార ప్రతినిధి మాదాసు స్వామి యాదవ్, బీజేపీ నాయకులు శ్రీనివాస్ శర్మ, యెండల సుధాకర్, పటేల్ ప్రసాద్‌నారాయణ, యాదవ్, కోడూరు నాగరాజు, ప్రతాప్, ఆకుల శ్రీనివాస్, రాహుల్, శ్రీకాంత్ పాల్గొన్నారు.

## నాటు సారాయి స్థావరాలపై పోలీసుల దాడులు.



**ప్రజాపక్షం/మల్లాపూర్ :** మండలంలోని వివిరావుపేట గ్రామంలో అక్రమంగా నిర్వహిస్తున్న గుడుంబా స్థావరాలపై మల్లాపూర్ పోలీసులు, మెట్‌పల్లి ఎక్సైజ్ పోలీసులు శనివారం దాడులు నిర్వహించారు. ఈ దాడుల్లో సుమారు 250 లీటర్ల బెల్లం పానకం, ఆరు లీటర్ల నాటు సారాతో పాటు తయారు సామాగ్రిని స్వాధీనం చేసుకుని, సదరు వ్యక్తిపై కేసు నమోదు చేసినట్లు పోలీసులు తెలిపారు. గుడుంబా తయారు చేసినా, విక్రయించినా ఉపేక్షించేది లేదని చట్టరీత్యా కఠిన చర్యలు తీసుకుంటామని హెచ్చరించారు. ఈ దాడుల్లో ఎక్సైజ్ సిఐ వినోద్, మల్లాపూర్ ఎస్ఐ పబ్బ కిరణ్, సిబ్బంది తదితరులు ఉన్నారు.

## రోడ్డుపై గుంత.... పొంచి ఉన్న ప్రమాదం



**ప్రజాపక్షం/ఇబ్రహీంపట్నం:** జగిత్యాల జిల్లా ఇబ్రహీంపట్నం మండల కేంద్రం నుండి 63వ జాతీయ రహదారి రోడ్డు వరకు వెళ్లే రహదారిలో మిచ్చమ్మ ఆశ్రమం సమీపంలో రోడ్డుపై ఏర్పడిన గుంతతో వాహనదారులకు ప్రమాదం పొంచి ఉంది. నిత్యం ఈ రోడ్డు వెంబడి వందల సంఖ్యలో వాహనాలు రాకపోకలు కొనసాగిస్తు ఉంటాయి. అంతేకాకుండా ఈ రహదారి వెంట భారీ వాహనాలు కూడా వెళ్తుంటాయి. అసలే వర్షాకాలం కావడంతో వర్షాలతో గుంత కనిపించక వాహనదారులు ప్రమాదాలకు గురయ్యే అవకాశం ఉందని, వాహన దారులు ఆందోళన చెందుతున్నారు. గుంత ఉన్న దగ్గర గతంలో రోడ్డును తవ్వి సిమెంట్ పైపు వేసి ఉన్నది. చుట్టు ఉన్న తోటల పల్లపు నీరు ఈ పైపు ద్వారా వెళ్లడం కోసం సిమెంట్ పైపు వేసి ఉంది. గుంత కనిపించక భారీ వాహనాలు అటువైపు నుండి వెళితే ప్రమాదం జరిగే అవకాశం ఉందని వాహనదారులు ఆందోళన చెందుతున్నారు. తక్షణమే సంబంధిత అధికారులు గుంత ఉన్న ప్రదేశాన్ని మరమ్మత్తులు చేపట్టాలని వాహనదారులు కోరుతున్నారు.

## ఎమ్మెల్యే జన్మదిన వేడుకల్లో పాల్గొన్న కాసుల బాలరాజు



**ప్రజాపక్షం/బాన్సువాడ:** జుక్కల్ నియోజకవర్గ ఎమ్మెల్యే తోట లక్ష్మీకాంతరావు జన్మదినం సందర్భంఅ బిచ్కుంద మండల కేంద్రంలోని బండాయప్ప ఫంక్షన్ హాల్‌లో ఏర్పాటు చేసిన జన్మదిన వేడుకల్లో రాష్ట్ర ఆగ్రో ఇండస్ట్రీస్ కార్పొరేషన్ ఛైర్మన్ కాసుల బాలరాజు హాజరై శుబాకాంక్షలు తెలిపారు. ఈ కార్యక్రమంలో మాజీ జడ్పిటిసి ప్రదీప్ పటేల్, కొండ గంగాధర్, ఆయా మండలాల పార్టీ అధ్యక్షులు, తదితరులు పాల్గొన్నారు.

## అంతర్జాతీయ సహకార దినోత్సవం



**ప్రజాపక్షం/బోథ్ :** అంతర్జాతీయ సహకార దినోత్సవాన్ని పురస్కరించుకొని బోథ్ సహకార సంఘం ఆవరణలో చైర్మన్ కదం ప్రశాంత్ ఆధ్వర్యంలో శనివారం సప్త రంగుల పతాక ఆవిష్కరణ కార్యక్రమాన్ని నిర్వహించారు. ఈ కార్యక్రమంలో సహకార సంఘం కార్యవర్గ సభ్యులు గొర్ల రాజు యాదవ్, లోలపు పోశెట్టి, జిట్ట శ్రీనివాస్, కార్యదర్శి స్వామి సిబ్బంది రైతులు పాల్గొన్నారు.

## అణగారిన వర్గాల ఆశా జ్యోతి.. బాబు జగ్జీవన్ రామ్



**ప్రజాపక్షం/ ఇచ్చోడ :** దివంగత మాజీ ఉప ప్రధాని బాబు జగ్జీవన్ రామ్ అణగారిన వర్గాల శ్రేయస్సు కోసం ఎంతో కృషి చేశారని ఎంఆ ర్పీఎస్, ఎంఎస్పీ నాయకులు అన్నారు. శనివారం ఇచ్చోడలో బాబు జగ్జీవన్ రామ్ వర్ధంతి వేడుకలను నిర్వహించారు. ఆయన విగ్రహానికి పూల మాలలు వేసి ఘనంగా నివాళులు అర్పించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడారు. దళిత వర్గాల్లో చైతన్యం నింపి, వారి హక్కుల కోసం పోరాడిన ఆశ జ్యోతి అని పేర్కొన్నారు. బాబు జగ్జీవన్ రామ్ ఆశయాలను ప్రతి ఒక్కరూ కొనసాగించాలనీ స్పష్టం చేశారు. ఈ కార్యక్రమంలో ఎంఆర్పీఎస్, ఎంఎస్పీ నాయకులు ఆరెల్లి మల్లేశ్, చిట్టి రవి, దుబాక సుభాశ్, భూమయ్య, జన్నారపు సాయి, శ్రీకాంత్, కల్లె పల్లి నర్సయ్య, సురేశ్, రవి, శ్రీను, సురేశ్, కాసిపాక విష్ణు పాల్గొన్నారు.

## సహకార జెండావిష్కరణ



**ప్రజాపక్షం/మోర్తాడ్ :** గ్రామీణ వ్యవసాయాభివృద్ధికి సహకార సంఘాలతో పాటు ఎంతో ఉందని మండల సహకార సంఘం అధ్యక్షులు బద్దం అశోక్‌రెడ్డి అన్నారు. శనివారం నియోజకవర్గంలోని మండల కేంద్రంలోని ప్రాథమిక వ్యవసాయ సహకార సంఘం ఆవరణలో అంతర్జాతీయ సహకార దినోత్సవాన్ని పురస్కరించుకుని సహకార జెండావిష్కరించారు. కార్యక్రమంలో సంఘ ఉపాధ్యక్షులు దడివే నవీన్, సభ్యులు కుంట అశోక్‌రెడ్డి, ముత్యాల లక్ష్మణ్, బూతిపురం మహిపాల్, ఎలాల భూమారెడ్డి, నాయకపు సాయన్న, గొర్రె సత్తెమ్మ,శంకూరి భూమేశ్వర్, బాలమల్లేష్, గుర్రం గంగసాయమ్మ, సహకార సంఘ కార్యదర్శి కాశీరాం, సిబ్బంది రైతులు పాల్గొన్నారు.

## వరి సాగుకు నీళ్లందించాలి



**ప్రజాపక్షం/నిజామాబాద్ :** వరి సాగుకు నీళ్లందించాలని భారతీయ జనతా పార్టీ జిల్లా అధ్యక్షులు దినేష్ కులాచారి అన్నారు. శనివారం జిల్లా కలెక్టర్ రాజీవ్‌గాంధీ హన్మంతుకు వినతిపత్రాన్ని అందజేసి ఈ సందర్భంగా మాట్లాడారు. జిల్లాలో జూలై మాసం మొదలైనప్పటికీ వర్షాలు కురకవపోవటంతో రైతులు నారు పోసుకుని నాట్లు వేసుకునేందుకు సిద్ధంగా ఉన్నారని బోర్లు పోయకపోవటంతో నీటి ఎద్దడి జరుగుతున్న కారణంగా సాగునీరు కోసం ఆయకట్టు రైతులకు, ఆర్మూర్, బాల్కొండ, రూరల్ నియోజకవర్గర ఐతులకు సాగునీరందించాలన్నారు. బాన్సువాడ నియోజకవర్గంలోని ఎమ్మెల్యే రైతులకు నీళ్లందిస్తానని చెబుతున్నారని, ఇప్పటివరకు ఎలాంటి సమావేశాలు ఏర్పాటు చేయలేదని ఎవిలా నీళ్లందిస్తారన్నారు. జిల్లా కలెక్టర్ ఆధ్వర్యంలో సమావేశం ఏర్పాటు చేసి రైతులకు త్వరగా నీళ్లందించేలా చర్యలు తీసుకోవాలని కోరారు. కార్యక్రమంలో బీజేపీ నాయకులు నర్సింగ్, రాజన్న పాల్గొన్నారు.

# భానుప్రసాదరావు ఎమ్మెల్సీ పదవికి రాజీనామా చేయాలి

**ప్రజాపక్షం/కరీంనగర్ ప్రతినిధి:** బిఆర్ఎస్ పార్టీ నుంచి ఎమ్మెల్సీగా గెలిచిన భానుప్రసాద్‌రావు తన పదవికి రాజీనామా చేయాలని కరీంనగర్ బిఆర్ఎస్ నగర అధ్యక్షుడు చల్ల హరిశంకర్ డిమాండ్ చేశారు. బిఆర్ఎస్ ఎమ్మెల్సీగా ఉన్న భానుప్రసాద్ రావు కాంగ్రెస్‌లో చేరడంపై ఆయన మండిపడ్డారు. శనివారం విలేకర్ల సమావేశంలో ఆయన మాట్లాడారు. రాజకీయాలను సైతం వ్యాపారంగా చూసే ఘనత భాను ప్రసాద్‌రావుదన్నారు. ఉద్యమకారులను కాదని భానుప్రసాద్‌రావుకు ఛీ ఫారం ఇచ్చి ఎమ్మెల్సీగా గెలిపించిన ఘనత కెసిఆర్‌దన్నారు. తన స్వార్థ రాజకీయాల కోసం కెసిఆర్‌కు ద్రోహం చేశారని మండిపడ్డారు. భాను ప్రసాద్‌రావుకు ఓట్లు వేసి గెలిపించిన ఓటర్లకు బహిరంగ క్షమాపణ చెప్పి ఎమ్మెల్సీ పదవికి రాజీనామా చేయాలని డిమాండ్ చేశారు. లేని పక్షంలో హైదరాబాదులో ఉన్న ఇంటిని ముట్టడిస్తామని హెచ్చరించారు. ఇలాంటి ద్రోహులను చేర్చుకునే ముందు కాంగ్రెస్ నాయకులు ఆలోచించాలన్నారు. బిఆర్ఎస్ పార్టీకి ద్రోహం చేసి ఫిరాయింపులకు పాల్పడ్డ ద్రోహులను అడుగడుగునా అడ్డుకోవాలని పిలుపునిచ్చారు. బిఆర్ఎస్ పార్టీ ప్రధాన కార్యదర్శి గడ్డం ప్రశాంత్‌రెడ్డి, బిఆర్ఎస్ పార్టీ కరీంనగర్ నియోజకవర్గ యూత్ ప్రధాన కార్యదర్శి గంగాధర చందు, బిఆర్ఎస్ కరీంనగర్ నియోజకవర్గ మైనార్టీ యూత్ అధ్యక్షుడు నవాజ్, బిఆర్ఎస్ పార్టీ నగర మైనార్టీ ప్రధాన కార్యదర్శి వాజిద్, బిఆర్ఎస్ పార్టీ నగర యూత్ ప్రధాన కార్యదర్శి బోనకుర్తి సాయి, 37వ డివిజన్ బిఆర్ఎస్ పార్టీ అధ్యక్షుడు చేతి చంద్రశేఖర్, 29వ డివిజన్ బిఆర్ఎస్ పార్టీ అధ్యక్షుడు జల్లోజి శ్రీనివాస్, నాయకులు ఒడ్నాల రాజు, సత్తినేని శ్రీనివాస్ , నదీమ్ తదితరులున్నారు.

## ఘనంగా బాబు జగ్జీవన్‌రామ్ వర్ధంతి వేడుకలు



**ప్రజాపక్షం/పెగడపల్లి:** జగిత్యాల జిల్లా పెగడపల్లి మండల కేంద్రంలోని అంబేద్కర్ విగ్రహ కూడలి వద్ద బాబు జగ్జీవన్‌రామ్ వర్ధంతి వేడుకలను శనివారం ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా చిత్రపటానికి పూలమాల వేసి ఘనంగా నివాళులర్పించారు. ఈ సందర్భంగా పలువురు నాయకులు మాట్లాడుతూ దళిత నాయకునిగా సంఘ సంస్కర్తగా పార్లమెంటుకు అత్యధిక సార్లు ఎన్నికై భారత దేశ ఉప ప్రధానిగా ఎన్నో సేవలందించి దళితుల కోసం ఆయన చేసిన పోరాటాన్ని స్మరించుకున్నారు. ఈ కార్యక్రమంలో ఎంఆర్‌పిఎస్ నాయకులు దీకొండ మహేందర్, జిల్లా నాయకులు సుంకె దుర్గా ప్రసాద్, బొమ్మెన ఆటో స్వామి, అంబేద్కర్ సంఘం అధ్యక్షుడు బొమ్మెన రాజారత్నం, నాయకులు గసికంటి గోపాల్, మాణిక్యం అంజి,చంద్రశేఖర్ తదితరులున్నారు.

### కోరుట్లలో



**ప్రజాపక్షం / కోరుట్ల :** దివంగత దేశ మాజీ ఉప ప్రధాని, స్వాతంత్ర్య సమరయోధులు, సంఘ సంస్కర్త డా. బాబు జగ్జీవన్ రాం ఆశయాల సాధనలో భాగంగా బడుగు, బలహీన వర్గాల ప్రాంతాల్లో మౌళిక సదుపాయాలు కల్పించడమే లక్ష్యంగా ముందుకు వెళ్తామని కాంగ్రెస్ పార్టీ కోరుట్ల నియోజకవర్గ ఇంచార్జీ జువ్వాడి నర్సింగ రావు పేర్కొన్నారు. శనివారం కోరుట్ల పట్టణంలో తెలంగాణ ప్రజా సంఘాల జెఏసి, బాబు జగ్జీవన్ రాం కమిటీ అధ్యక్షులు డా. పేట భాస్కర్ అధ్యక్షతన జరిగిన బాబు జగ్జీవన్ రాం వర్ధంతి సభలో పాల్గొన్న జువ్వాడి నర్సింగరావు మాట్లాడుతూ మహనీయుడు బాబు జగ్జీవన్ రాం దేశంలో అనేక సంస్కరణలకు ఆద్యుడని రక్షణ, కార్మిక శాఖల మంత్రిగా, ఉప ప్రధానిగా తాడిత పీడిత వర్గాల పక్షాన అద్భుతమైన సేవలందించిన మహనీయుడని కాంగ్రెస్ పార్టీలో ఎనలేని సేవలు చేసిన జగ్జీవన్ ఆశయాల కొనసాగింపులో భాగంగా పట్టణంలో ఆయన పేరిట నిర్మాణం జరుగుతున్న పార్కు మినీ ఫంక్షన్ హాల్ ఏర్పాటు, పట్టణ ప్రజల అవసరాల రీత్యా వాగు ప్రాంతంలో స్నానాల గదులు నిర్మాణం చేయాలని మున్సిపల్ కమిషనర్ బట్టు తిరుపతికి ఆదేశాలు జారీ చేశారు. ఈ కార్యక్రమంలో తిరుమల గంగాధర్, అన్నం అనీల్, బింగి వెంకటేష్, కౌన్సిలర్లు మోర్తాడ్ లక్ష్మి నారాయణ, బలిజ పద్మ రాజిరెడ్డి, ఎం.డి. సాబీర్, ఎంబేరి నాగభూషణం, ఆడెపు కమల మధు, గంధం గంగాధర్, కాంగ్రెస్ మండల అధ్యక్షులు కొంతం రాజం, పద్మశాలీ సంఘం జిల్లా అధ్యక్షులు రుద్ర శ్రీనివాస్, సంఘ నాయకులు చిట్యాల లచ్చయ్య, శనిగరపు రాజేష్ పాల్గొన్నారు.

## సంక్రమిత వ్యాధులపై అప్రమత్తంగా ఉండాలి




**ప్రజాపక్షం/జగిత్యాల ప్రతినిధి :** పశువులు, జీవాలు, పెంపుడు జంతువులు సంక్రమిత వ్యాధులబారిన పడకుండా రైతులు,పశుపోషకులు అప్రమత్తంగా ఉండాలని జగిత్యాల మున్సిపల్ చైర్‌పర్సన్ అడువాల జ్యోతి లక్ష్మణ్ అన్నారు. జగిత్యాల జిల్లా కేంద్రంలో స్థానిక ప్రాంతీయ పశువైద్యశాలలో ప్రపంచ జూనోసిస్ దినోత్సవాన్ని పురస్కరించుకుని ఉచిత యాంటీ రేబిస్ టీకాల శిబిరాన్ని జిల్లా పశువైద్య శాఖ ఆధ్వర్యంలో ఏర్పాటు చేశారు. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథిగా జగిత్యాల మున్సిపల్ చైర్‌పర్సన్ అడువాల జ్యోతి లక్ష్మణ్ హాజరై టీకా శిబిరాన్ని ప్రారంభించారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ ప్రతి సంవత్సరం పెంపుడు జంతువులకు విధిగా టీకాలు వేయించాలని సూచించారు. వీధి కుక్కలు, కోతుల బెడదను నివారించడానికి కుటుంబ నియంత్రణ, వ్యాక్సినేషన్ చేసి వదిలిపెట్టడం కోసం మున్సిపల్ పరిధిలో ప్రత్యేక చర్యలు తీసుకుంటామని తెలిపారు. ఈ కార్యక్రమంలో అదనపు కలెక్టర్ రఘువరన్, జిల్లా పశు వైద్యాధికారి జిల్లా అదనపు వైద్యాధికారి జిల్లా వెటర్నరీ అధికారి నరేష్, మున్సిపల్ కమిషనర్ సమ్మయ్య, 18వ వార్డు కౌన్సిలర్ చుక్క నవీన్, 17వ వార్డు కౌన్సిలర్ పద్మ సింగారావు పాల్గొన్నారు.

## యువత మత్తు పదార్థలకు బానిస కావొద్దు...



**ప్రజాపక్షం /జగిత్యాల ప్రతినిధి :** యువత మత్తు పదార్థాలకు బానిస అయి ఉజ్వల భవిష్యత్తును నాశనం చేసుకోవద్దని బుగ్గారం ఎస్ఐ చాద శ్రీధర్ రెడ్డి అన్నారు. జగిత్యాల జిల్లా బుగ్గారం మండలం బీరసాని గ్రామంలో కొత్త చట్టాలపై శనివారం ప్రజలకు ఎస్ఐ అవగాహన కల్పించారు. ఈ సందర్భంగా ఎస్సై శ్రీధర్ రెడ్డి మాట్లాడుతూ కేంద్ర ప్రభుత్వం తీసుకువచ్చిన కొత్త చట్టాలు జూలై నుండి అమలులోకి వచ్చాయని ఇంతకుముందు కంటే ఇప్పుడు శిక్షలు పెరిగాయని, అందుకు ప్రజలకు నేరాలకు దూరంగా ఉండాలని సూచించారు. గ్రామాల్లో చిన్న, చిన్న తగాదాలుంటే సామరస్యంగా, శాంతియుత వాతావరణంలో ఎక్కడికక్కడే పరిష్కరించుకోవాలని అన్నారు. శాంతి భద్రతలకు విఘాతం కలిగించే వారి పట్ల కఠినంగా వ్యవహరిస్తామని అన్నారు. ఈ కార్యక్రమంలో శ్రీనివాస్, గట్టు గంగారాం, కారుకూరి సత్తయ్య, రామస్వామి, శ్రీనివాస్, కారుకూరి తిరుపతి, గూడ కొమురయ్య, చంద్రయ్య తదితరులు ఉన్నారు.

## ముఖ్యమంత్రి, మంత్రి చిత్రపటాలకు పాలాభిషేకం



**ప్రజాపక్షం/ధర్మపురి:** నిరాధరణకు గురైన ఓరియంటల్ తెలుగు కళాశాలకు పూర్వ వైభవం తీసుకువచ్చి, పునః ప్రారంభానికి కృషి చేసిన ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి, మంత్రి శ్రీధర్‌బాబు, ప్రభుత్వ విప్ అడ్లూరి లక్ష్మణ్ కుమార్‌ల చిత్రపటాలకు పాలాభిషేకం చేశారు. ధర్మపురిలోని నంది కూడలి వద్ద శనివారం కాంగ్రెస్ పార్టీ ఆధ్వర్యంలో కార్యక్రమాన్ని నిర్వహించారు. ఈ సందర్భంగా నాయకులు మాట్లాడుతూ ధర్మపురిలో సంస్కృతాంధ్ర తెలుగు కళాశాలను పునః ప్రారంభించుటకు కృషి చేసిన ప్రభుత్వ విప్ అడ్లూరి లక్ష్మణ్ కుమార్‌కు కృతజ్ఞతలు తెలిపారు. ముఖ్యమంత్రి ప్రత్యేక చొరవతో కళాశాల అధ్యాపకులకు సంవత్సరానికి 35లక్షల రూ.లను మంజూరు చేయించారని, అదే విధంగా కళాశాలలో మౌళిక వసతులకు తక్షణం 5లక్షలు మంజూరుకు కృషి చేసిన ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి, మంత్రి శ్రీధర్ బాబులకు ధన్యవాదాలు తెలిపారు. ఈ కార్యక్రమంలో నాయకులు ఎస్. దినేష్, సింహరాజు ప్రసాద్, చిలుముల లక్ష్మణ్, సుముఖ్, ఎండి. రఫియోద్దీన్, వేముల రాజు, జక్కు రవీందర్, సత్యనారాయణ, ఏ. మహేందర్, ఆర్. సాయి పాల్గొన్నారు.

## కొండయ్యపల్లి వాసి నాగరాజుకు అరుదైన డాక్టరేట్



**ప్రజాపక్షం/గంగాధర:** గంగాధర మండలంలోని కొండయ్యపల్లి గ్రామానికి చెందిన యువకుడు తుమ్మల నాగరాజుకు డాక్టరేట్ పట్టా పొందడం పట్ల గ్రామ ప్రజలు, యువకులు హర్షం వ్యక్తం చేస్తున్నారు. నిరుపేద కుటుంబానికి చెందిన తుమ్మల నాగరాజు ఉస్మానియా విశ్వవిద్యాలయం నుంచి హైపర్ స్పెక్ట్రల్ శాటిలైట్ డేటాను ఉపయోగించి కరీంనగర్, ఆదిలాబాద్‌లో మైనింగ్ ఏరియాల్లో క్షీణిత ప్రాంతాన్ని అంచనా వేయడం అనే అంశంపై ప్రొఫెసర్ ఎ.నర్సింగరావు జియాలజీ డిపార్ట్‌మెంట్ నేతృత్వంలో పరిశోధన చేసినందుకు తుమ్మల నాగరాజుకు డాక్టరేట్ లభించింది. ఈ పరిశోధన ఉస్మానియా విశ్వవిద్యాలయం నుంచి మొట్టమొదటిది కావడం విశేషం. సైంటిస్ట్స్, ప్రొఫెసర్లు, రీసెర్చ్ స్కాలర్లకు ఇలాంటి రీసెర్చ్ ప్రాజెక్టులు భవిష్యత్తు ప్లానింగ్ కొరకు నాసాకు, ఇస్రోకు, మైనింగ్ మినరల్స్, అగ్రికల్చర్, ఎన్విరాన్మెంటల్ తదితర డిపార్ట్మెంట్లకు ఉపయోగపడతాయని తెలిపారు. డాక్టరేట్ పొందడం పట్లపట్ల గ్రామ ప్రజలు నాగరాజుకు అభినందనలు తెలియజేశారు.

## బంజారాల సంస్కృతి సాంప్రదాయాలకు ప్రతీక తీజ్ ఉత్సవాలు



**ప్రజాపక్షం/కొత్తపల్లి:** శాతవాహన యూనివర్సిటీలో బంజారా విద్యార్థులు 9 రోజుల పాటు భక్తి శ్రద్ధలతో నిర్వహిస్తున్న తీజ్ ఉత్సవాలు ఘనంగా నిర్వహించారు. శనివారం ముగింపు కార్యక్రమానికి ముఖ్య అతిథిగా యూనివర్సిటీ రిజిస్ట్రార్‌తో పాటు కొత్తపల్లి మాజీ వైస్ ఎంపిపి భూక్యా తిరుపతి నాయక్ హాజరై మాట్లాడారు. గిరిజన తండాల్లో తీజ్ ఉత్సవాలను ఘనంగా జరుపుకునేందుకు గిరిజనులు, పెళ్లికాని యువతులు తమ జీవితాల్లో కొత్త మలుపులు వచ్చేలా అన్ని శుభకార్యాలు జరిగేలా ఆరాధ్య దైవాన్ని ప్రార్థిస్తూ ఈ వేడుకలను ప్రారంభిస్తారన్నారు. శాతవాహన యూనివర్సిటీలో విద్యార్థులు వేడుకలు నిర్వహించడం అభినందనీయమన్నారు. కార్యక్రమంలో శ్రావణ్ నాయక్, విట్టల్ మహారాజ్, భాస్కర్ మహారాజ్, రంగనాయక్ సుధాకర్ నాయక్, యూనివర్సిటీ విద్యార్థినీ విద్యార్థులు పాల్గొన్నారు.

## రాష్ట్రస్థాయి అథ్లెటిక్స్ చాంపియన్‌షిప్ పోటీలకు సైనిక్ విద్యార్థుల ఎంపిక



**ప్రజాపక్షం/చొప్పదండి:** చొప్పదండి మండల పరిధిలోని రుక్మాపూర్ సాంఘిక సంక్షేమ శాఖ సైనిక్ పాఠశాల విద్యార్థులు రాష్ట్ర స్థాయి అథ్లెటిక్స్ చాంపియన్‌షిప్ క్రీడా పోటీలకు ఎంపికయ్యారు. ఈ మేరకు హైదరాబాద్‌లోని గచ్చిబౌలి స్టేడియంలో నిర్వహించనున్న అండర్ 12, అండర్ 10 కేటగిరీలలో ఐదుగురు విద్యార్థులు ఎంపికైనట్లు సైనిక్ పాఠశాల డైరెక్టర్ కెసి రావు, ప్రిన్సిపాల్ సిహెచ్ లచ్చయ్య తెలిపారు. రాష్ట్రస్థాయి పోటీలకు ఎంపిక కావడంతో సైనిక్ స్కూల్ పిడి.ఐనాక్, పిఈటి విక్రమ్‌లను ప్రత్యేకంగా అభినందించారు. ఎంపికైన విద్యార్థులను సైనిక్ స్కూల్ పాఠశాల సిబ్బంది అభినందించారు.

## ఘనంగా కామ్రేడ్ నర్సయ్య యాదవ్ వర్ధంతి



**ప్రజాపక్షం/కొత్తపల్లి:** కరీంనగర్ జిల్లాలోని బొమ్మకల్ గ్రామంలో అఖిల భారత యాదవ మహాసభ జాతీయ నాయకులు, ఉమ్మడి కరీంనగర్ జిల్లా నాయకుల ఆధ్వర్యంలో కామ్రేడ్ కాల్వ నర్సయ్య యాదవ్ 5వ వర్ధంతి వేడుకలు ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా నర్సయ్య యాదవ్ చిత్రపటానికి పూలమాలలు వేసి నివాళులర్పించారు. సంఘానికి నర్సయ్య యాదవ్ చేసిన సేవలను కొనియాడారు. ఈ కార్యక్రమంలో జిల్లా యాదవ హక్కుల పోరాట సమితి అధ్యక్షుడు బండి మల్లన్న యాదవ్, జిల్లా ప్రధాన కార్యదర్శి జంగా కొమురయ్య, నాయకులు కొండ రవి, సామాజిక సేవకులు జాతీయ యువజ అవార్డు గ్రహీత కదారి ఐలయ్య, చిగుర్ల శ్రీనివాస్, జంగా తిరుపతి యాదవ్, కటికరెడ్డి బుచ్చన్న, కాల్వ శ్రీనివాస్, నలువాల సదానందం, దాడి మీనయ్య, తదితరులున్నారు.

## జగిత్యాల ఎమ్మెల్యే జన్మదిన వేడుకలు



**ప్రజాపక్షం/జగిత్యాల ప్రతినిధి:** జగిత్యాల ఎమ్మెల్యే డా. సంజయ్ కుమార్ 62వ జన్మదిన వేడుకలు శనివారం రోజున ఎమ్మెల్యే క్యాంప్ కార్యాలయంలో నాయకులు ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన అభిమానులు కేక్ కట్ చేసి స్వీట్లు పంపిణీ చేశారు.

# మొక్కలు నాటిన బిజెపి నాయకులు..

**ప్రజాపక్షం/తానూర్:** భారతీయ జన సంఘ్ వ్యవస్థాపక అధ్యక్షులు డాక్టర్ శ్యామ్ ప్రసాద్ ముఖర్జి 124వ జయంతి సందర్భంగా మన ప్రధాని నరేంద్రమోడీ పిలుపు మేరకు ఏక్ పెడ్ మా కే నామ్ (అమ్మ పేరుతో ఒక చెట్టు) కార్యక్రమం శనివారం తనూర్ మండల శాఖ అధ్వర్యంలో వివిధ కార్యక్రమాలు నిర్వహించారు. ఆయన చిత్రపటానికి నివాళులు అర్పించటంతో పాటు మండలంలోని వివిధ గ్రామాల్లో బీజేపీ నాయకులు, బూత్ ప్రెసిడెంట్స్ మొక్కలు నాటారు.శ్రీ సరస్వతీ శిశు మందిర్ భోసిలో బిజెపి నాయ



కులు,పాఠశాల నిర్వాహకులు ఆయన చిత్రపటానికి పూలమాల వేసి నివాళులు అర్పించి విద్యార్థులతో కలిసి మొక్కలు నాటారు. అంతకు ముందు ఎల్వీ ప్రాథమిక పాఠశాలలో ఉపాధ్యాయులు, విద్యార్థులు, స్థానిక నాయకులతో కలిసి మొక్కలు నాటారు. దాహేగావ్, జౌళ బి,కర్బల గ్రామాల్లో నూ మొక్కలు నాటారు. ఈ కార్యక్రమంలో శిశు మందిర్ ప్రధానాచార్యులు, దత్తాత్రి, బిజెపి మండల అధ్యక్షుడు చిన్నారెడ్డి, సీనియర్ నాయకుడు లక్ష్మారెడ్డి, జిల్లా ఉపాధ్యక్షులు బాలాజీ పటేల్, మండల ప్రధాన కార్యదర్శి శేషారావు పటేల్, మారుతి,్ర కిష్టయ్య, పురుషోత్తం, శిఖరప్ప, గంగాధర్ పటేల్, రామ్నాథ్, ఆచార్యులు పాల్గొని మొక్కలు నాటడం జరిగింది.

## ఘనంగా బాబు జగ్జీవన్ రామ్ వర్ధంతి..



**ప్రజాపక్షం/ముధోల్:** మండల కేంద్రమైన అంబేద్కర్ విగ్రహ కమిటీ ఆ ధ్వర్యంలో జ్యోతిబాపూలే చౌరస్తా వద్ద శనివారం బాబు జగ్జీవన్ రామ్ వర్ధంతి వేడుకలను ఘనంగా నిర్వహించారు.ఈ సందర్భంగా ఆయన విగ్రహానికి పూలమాలలు వేసి నివాళులర్పించారు.అనంతరం పలువురు మాట్లాడూతూ బాబు జగ్జీవన్ రామ్ స్వాతంత్ర సమరయోధుడిగా,సంఘ సంస్కర్తగా,సమతా వాదిగా దేశానికి విశేష సేవ లందించార న్నారు.జగ్జీవన్ రామ్ దేశాభివృద్ధి కోసం అనేక సంస్కరణలు తీసుకోచ్చారని పేర్కొన్నారు.ఈ కార్యక్రమంలో అంబేద్కర్ విగ్రహ కమిటీ అధ్యక్షులు ధమ్మపాల్,క్యాషియర్ ఎస్.రాహుల్ సభ్యులు రాహుల్,సుదర్శన్,చంద్రకాంత్,రాజు తదితరులు పాల్గొన్నారు.

### మంథనిలో

**ప్రజాపక్షం/మంథని:** హిందూ జాతీయవాద నాయకులు, జన సంఘ్ వ్యవస్థాపక అధ్యక్షులు డాక్టర్ శ్యాం ప్రసాద్ ముఖర్జీ జయంతి వేడుకలను మంథని మండలం గుంజపడుగు గ్రామంలో బీజేపీ నాయకులు ఘనంగా నిర్వహించారు. బీజేపీ మండల పార్టీ అధ్యక్షుడు వీరబోయిన రాజేందర్ ఆధ్వర్యంలో శ్యాం ప్రసాద్ ముఖర్జీ చిత్రపటానికి పూలమాల వేసి నివాళులు అర్పించిన అనంతరం పాఠశాల ఆవరణలో మొక్కలు నాటారు. ఈ కార్యక్రమంలో మండల కోషాధికారి ఎల్క సదానందం, బూత్ అధ్యక్షుడు మనుక కొమురయ్య, నాయకులు బూడిద విష్ణువర్ధన్, కంచు మల్లేష్, గుమ్మడి శ్రీనివాస్, తిరుపతి, కాయితి శ్యాం,సురేష్‌లతో పాటు పాల్గొన్నారు.

## నిజానిజాలు తెలుసుకుని మాట్లాడాలే...

**ప్రజాపక్షం/మంథని:** పెద్దపల్లి జిల్లా ముత్తారం మండలం ఓడేడ్ మానేరుపై నిర్మించిన బ్రిడ్జి గడ్డర్లు కూలిపోవడంపై నిజానిజాలు తెలుసుకుని మాట్లాడాలని కాంగ్రెస్ మండల పార్టీ అధ్యక్షుడు ఐలి ప్రసాద్ ఒక ప్రకటనలో పేర్కొన్నారు.బ్రిడ్జి గడ్డర్లు కూలిపోతే మాజీ జెడ్పీ చైర్మన్ పుట్ట మధూకర్ మాట్లాడిన తీరును ప్రతి ఒక్కరు ఖండించాలన్నారు. గత బీఆర్ఎస్ ప్రభుత్వంలోఅసంపూర్తిగా నిర్మించిన బ్రిడ్జి గత కొంత కాలంగా కూలిపోతూనే ఉందని, ఇందుకు అప్పటి ప్రభుత్వమే కారణం కాదా అని ఆయన ప్రశ్నించారు. అప్పటి ప్రభుత్వం, అధికారుల నిర్లక్ష్యం మూలంగానే నాణ్యత ప్రమాణాలు పాటించకుండా నిర్మించడం మూలంగానే గడ్డర్లు కూలిపోతున్నాయని ఆయన అన్నారు. బ్రిడ్జి నిర్మాణంలో జరిగిన అవినీతిని మంత్రి ప్రశ్నిస్తే ఆయనపై బురదజల్లడం అవివేకానికి నిదర్శనమన్నారు. వాస్తవ విషయాలు తెలుసుకుని మాట్లాడాలని ఆయన హితవు పలికారు.

## బాధితురాలికి న్యాయం చేయాలి...

**ప్రజాపక్షం/పెద్దపల్లి టౌన్:** ఎన్నికల సమయంలో ప్రచార రథం ఢీకొని చావుబతుకుల్లో కొట్టు మిట్టాడుతున్న బాధితురాలికి న్యాయం చేయాలని, ఆమె దుస్థితికి కారణమైన దాసరి ఉష, ఆమె తండ్రి హన్మయ్యలపై ఎస్సీ ఎస్టీ కేసు పెట్టాలని మహనీయుల ఆశయ సాధన సంఘం వ్యవస్థాపక అధ్యక్షులు బొంకూరి కైలాసం డిమాండ్ చేశారు. శనివారం పెద్దపల్లి ప్రెస్క్లబ్‌లో ఏర్పాటుచేసిన మీడియా సమావేశంలో ఆయన మాట్లాడుతూ 2023 అక్టోబర్ 20న పెద్దపల్లి మండలం తుర్కలమద్దికుంట గ్రామంలో అసెంబ్లీ ఎన్నికల ప్రచారంలో బీఎస్పీ అభ్యర్థి దాసరి ఉష ప్రచార రథం ఢీకొని గ్రామానికి చెందిన జిల్లాల అంజమ్మ తీవ్రంగా గాయపడి ఆచేతన స్థితిలో ఉందన్నారు. అప్పట్లో బాధితురాలికి పూర్తి వైద్యఖర్చులు, కోలుకునే వరకు తామె బాధ్యత తీసుకుంటామని హామీ ఇచ్చిన దాసరి ఉష, హన్మయ్యలు ఆనాడు



వైద్యం చేయించారని గుర్తు చేశారు. దగాపడ్డ మహిళకు అధికారులు న్యాయంచేయాలని, ప్రచార రథం వాడిన దాసరి ఉష బాధితురాలికి పూర్తి స్థాయిలో వైద్యం చేయించాలని డిమాండ్ చేశారు. వైద్యం చేయించే విషయంలో స్పందించకుంటే బాధిత మహిళ పక్షాన పెద్ద ఎత్తున ఉద్యమంచేపడుతామని ఆయన హెచ్చరించారు. ఈ సమావేశంలో నాయకులు కండె కరుణాకర్, ఈదునూరి చంద్రయ్య, ఆనంద్, దేవయ్య, నందయ్య, జనార్ధన్ పాల్గొన్నారు.

## పారిశుద్ధ్య కార్మికుల సేవలు వెలకట్టలేనివి...

**ప్రజాపక్షం/మంథని:** పట్టణ ప్రజల ఆరోగ్యం కోసం నిరంతరం శ్రమించి పారిశుద్ధ్య కార్మికుల సేవలు వెలకట్టలేనివని మున్సిపల్ చైర్ పర్సన్ పెంద్రి రమా సురేష్‌రెడ్డి అన్నారు. శనివారం పెద్దపల్లి జిల్లా మంథని మున్సిపల్ కార్యాలయంలో పారిశుద్ధ్య కార్మికులకు సబ్బులు, కొబ్బరినూనె, బట్టలు పంపిణీ చేశారు.ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ పారిశుద్ధ్య కార్మికులు తమ ఆరోగ్యం గురించి ఆలోచించకుండా ప్రజల ఆరోగ్యం కోసమే కష్టపడుతారని ఆమె కొనియాడారు.పట్టణం పరిశుభ్రంగా ఉండేలా చేస్తున్న సేవలు మరువలేనివని అన్నారు. పారిశుద్ధ్య కార్మికుల సంక్షేమం కోసం తనవంతు కృషి చేస్తామని అన్నారు. ప్రతి ఒక్కరు కార్మికుల శ్రమను గుర్తించి వారిని గౌర



వించాలని ఆమె స్పష్టం చేశారు. ఈ కార్యక్రమంలో మున్సిపల్ కమీషనర్ గుట్టల మల్లికార్జున స్వామి, కౌన్సిలర్‌లు గుండా విజయలక్ష్మి పాపారావు, కుర్ర లింగయ్య, నక్క నాగేంద్ర శంకర్, కొట్టె పద్మ రమేష్, వీకే రవి, వేముల లక్ష్మి సమ్మయ్యతో పాటు మున్సిపల్ సిబ్బంది,కార్మికులు పాల్గొన్నారు.

## జూనోసిస్ వ్యాధుల గురించి అవగాహన కార్యక్రమం

**ప్రజాపక్షం/గొల్లపల్లి:** జగిత్యాల జిల్లాలోని గొల్లపల్లి మండల కేంద్రంలో ప్రాథమిక పశువైద్యాధికారి డా. రవీందర్ ఆధ్వర్యంలో శనివారం ప్రపంచ జూనోసిస్ దినోత్సవ కార్యక్రమం నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ పెంపుడు కుక్కల యజమానులు, జూనోటిక్ రేబిస్ వ్యాధుల పట్ల అవగాహన కల్పించారు. నివారణ టీకాలు తప్పనిసరిగా వేయించాలని తెలిపారు. దాదాపు 55 పైగా పెంపుడు కుక్కలకు ఉచిత ఆంటీ రేబిస్ టీకాలు వేయించడం జరిగిందన్నారు. పెంపుడు కుక్కలకు టీకాలు సకాలంలో రేబిస్ నివారణ టీకాలు వేయిస్తే యజమానులు కుటుంబ సభ్యులతో పాటు సమీప నివాసాల వారు, పశువులు, కుక్కల్ని రేబిస్ కబంద హస్తాల నుండి రక్షించిన వారవుతారని అన్నారు. ఇంట్లో పెంచే



పెంపుడు కుక్కలకు మొదటిసారి 30వ రోజు, బూస్టర్ డోస్ 90 రోజులకు, దీంతో పాటు ఏటా రేబిస్ నివారణ టీకాలు వేయించాలని అన్నారు. కుక్కలతో సన్నిహితంగా ఉండేవారు రేబిస్ సోకకుండా వ్యాధినివారణ టీకాలు వేయిస్తూ ఉండాలని సూచించారు. ఈ కార్యక్రమంలో డా. రవీందర్, సిబ్బంది, మెటీన్, నర్సయ్య, రవీందర్, రాజారాం పాల్గొన్నారు.

## పచ్చదనాన్ని పెంచేది మొక్కలే..



**ప్రజాపక్షం/ముధోల్:** పచ్చతనాన్ని పెంచేది మొక్కలేనని ముధోల్ ఎంపీడీవో రాములు నాయక్ అన్నారు.వన మహోత్సవం నేపథ్యంలో శనివారం ముధోల్ మండలంలోని తరోడ గ్రామంలో ఆయన పర్యటించారు.ఈ సందర్భంగా గ్రామాలలో ప్రతి ఇంటి యజమానికి ఆరు మొక్కలు చొప్పున పంపిణి చేశారు. ఆ మొక్కలను ఇంటి పరిసరాలలో నాటి సంరక్షించాలని సూచించారు. ఈ కార్యక్రమంలో పంచాయతీ కార్యదర్శులు, ప్రజలు, తదితరులు పాల్గొన్నారు.

## బాలికల సంరక్షణకు అధికారుల చర్యలు...



**ప్రజాపక్షం/కుంటాలః** మండల కేంద్రంలో అనాథలైన ఇద్దరు బాలికలని జిల్లా మహిళ శిశు సంక్షేమ అధికారి ఏ.నాగమణి ఆదేశాల మేరకు జిల్లా బాలల పరిరక్షణ సిబ్బంది శనివారం పిల్లల ఇంటికి వెళ్లి వారి యోగక్షేమాలు తెలుసుకొని వారిని పరిరక్షణ నిమిత్తం బాల సదనంలో చేర్పించినట్లు తెలిపారు.వివరాల్లోకి వెళితే తండ్రి సాంగి.శ్రీనివాస్,తల్లి హర్స అనారోగ్యంతో మృతి చెందడంతో పిల్లలు అనాథలు అయినారు.దంపతులకు ఇద్దరు కుమారైలు వీరు పుట్టుకతోనే మూగ,అంగవైకల్యంతో జన్మించినారు.వివరాలు తెలుసుకున్న బాలల పరిరక్షణ సిబ్బంది వారిని బాలసదనంలో చేర్పించినారు.ఈ కార్యక్రమంలో స్థానిక అంగన్వాడి సూపర్వైజర్ లక్ష్మి విశారద,బాల పరిరక్షణ అధికారులు సగ్గం.రాజు,ఓసా.శ్రీనివాస్,ఏ.కరుణ శ్రీ తదితరులు పాల్గొన్నారు.

## ఎస్ఆర్ డిజిటల్ స్కూల్లో మొక్కలు నాటే కార్యక్రమం




**ప్రజాపక్షం/నిర్మల్ టౌన్ః** నిర్మల్ పట్టణంలో ప్రియదర్శిని నగర్‌లో గల ఎస్.ఆర్ డి.జి స్కూల్లో విద్యార్థులు మొక్కులు నాటే కార్యక్రమాన్ని నిర్వహించారు.ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథిగా నిర్మల్ మున్సిపల్ చైర్మన్ గంద్రత్ ఈశ్వర్ హాజరయ్యారు.ఈ సందర్భంగా ఆయన మాట్లాడారు.పర్యావరణాన్ని కాపాడడంలో ప్రతి ఒక్కరు ముందుకు వచ్చి తమ వంతుగా రెండు చెట్లని దత్తత తీసుకొని వాటిని పెంచి పెద్ద చేసేంతవరకు బాధ్యతగా వ్యవహరించాలని విద్యార్థులకు సూచించారు. ఈ కార్యక్రమంలో పాఠశాల ప్రిన్సిపల్ శిరీష,విద్యార్థినీ,విద్యార్థులు,ఉపాధ్యాయుని ఉపాధ్యాయ బృందం పాల్గొన్నారు.

## గుండంపల్లి పాఠశాలను పరిశీలించిన ఎం.పి.ఓ అజీజ్ ఖాన్



**ప్రజాపక్షం/దిల్వార్పూర్ :** మండలంలోని గుండంపల్లి గ్రామంలోని జిల్లా పరిషత్ పాఠశాలను ఎంపీఓ అజీజ్ ఖాన్ శనివారం రోజు పరిశీలించారు.ఈ సందర్భంగా తరగతగదిలో ఏర్పాటుచేసిన డిజిటల్ తరగతులను పరిశీలించి సంతృప్తి వ్యక్తపరిచారు.అనంతరం మధ్యాహ్న భోజనాన్ని పరిశీలించి,విద్యార్థులకు తగు సూచనలు చేశారు.ఇది వర్షాకాలం కావడంతో పరిశుభ్రతను పాటించాలని మధ్యాహ్న భోజన కార్మికులకు సూచించారు.ఇందులో హెచ్ఎం మధు,పంచాయతీ కార్యదర్శి వీణ తదిత

## నిర్మల్ మైనర్‌కు బైక్ ఇచ్చిన యజమానిపై కేసు నమోదు..




**ప్రజాపక్షం/నిర్మల్ టౌన్ః** నిర్మల్ పట్టణంలోని నిబంధనలకు విరుద్ధంగా మైనర్ కు వాహనం ఇచ్చిన యజమాని పై పట్టణ సీఐ ప్రవీణ్ కేసు నమోదు చేశారు.శాంతినగర్ కు చెందిన ఓ మహిళ తన కుమారుడికి స్కూటీ ఇచ్చింది.బాలుడు మరో ఇద్దరిని ఎక్కించుకొని వాహనం నడుపుతూ రహదారి ప్రమాదానికి కారణమయ్యాడు.ఈ సంఘటనలో ముగురు మైనర్లకు గాయాలయ్యాయి.ఈ మేరకు వాహనం నడిపిన బాలుడితో పాటు సంబంధిత యజమానిపై కేసు నమోదు చేసినట్లు సీఐ వివరించారు.

## మోడల్ స్కూల్‌లో స్పాట్ అడ్మిషన్లు

ప్రజాపక్షం/ఆసిఫాబాద్ ప్రతినిధి : జిల్లా కేంద్రంలోని తెలంగాణ ఆదర్శ పాఠశాలలో 6వ తరగతిలో 6 సీట్లకు, 7,8వ తరగతుల్లో రెండు, 9వ తరగతిలో 3 సీట్లకు జులై 8వ తేదీ (సోమవారం) రోజున స్పాట్ అడ్మిషన్లు నిర్వహించనున్నట్లు ప్రిన్సిపాల్ అబ్దుల్ ఖలీల్ తెలిపారు. ఆసక్తి గల విద్యార్థులు ఉదయం 11 గంటలకు పాఠశాలకు హాజరై బోనఫైడ్, ఆధార్ కార్డు జిరాక్స్ ప్రతులతో దరఖాస్తు చేసుకోవాలని సూచించారు. ఏప్రిల్ 7న నిర్వహించిన ప్రవేశ పరీక్షలో సాధించిన మార్కుల ఆధారంగా ఎంపిక ఉంటుందని, ఆసిఫాబాద్ మండల స్థానికులకు ప్రాధాన్యత ఉంటుందని తెలిపారు. ఆసక్తి గల విద్యార్థులు ఈ అవకాశాన్ని సద్వినియోగం చేసుకోవాలని సూచించారు

## వశిష్ట ఇంపల్స్ హై స్కూల్‌లో గ్రీన్ డే కార్యక్రమం



ప్రజాపక్షం/నిర్మల్ టౌన్: జిల్లా కేంద్రంలో శనివారం రోజు న వశిష్ట ఇంపల్స్ హై స్కూల్ నందు గ్రీన్ డే కార్యక్రమం నిర్వహించడం జరిగింది.ఈ కార్యక్రమం సందర్భంగా విద్యార్థులు మొక్కలు వాటి ప్రాధాన్యతను వివరిస్తూ పట్టణ వీధుల్లో ర్యాలీ నిర్వహించి,పాఠశాల ఆవరణలో వివిధ రకాల మొక్కలను నాటారు.ఈ సందర్భంగా వశిష్ట పాఠశాల చైర్మన్ గొల్లపల్లి శ్రీనివాస్ గౌడ్ మాట్లాడుతూ మొక్కల యొక్క ప్రాధాన్యత వివరిస్తూ ప్రతి ఒక్కరూ మొక్కలు నాటాలని తద్వారా వాతావరణంలో జరిగే మార్పులను అరికట్టాలని మొక్కలను పెంచడం ద్వారా పర్యావరణం మనుగడ ప్రశ్నార్థకం కాదని తెలిపారు.ప్రతి ఒక్క విద్యార్థి మొక్కలను నాటాలని పిలుపునిచ్చారు.ఈ కార్యక్రమంలో పాఠశాల ప్రిన్సిపల్,కరెస్పాండెంట్ మాధవి మాట్లాడుతూ ప్రతి ఒక్కరు ఒక మొక్క నాటాలని పిలుపునిచ్చారు.ఈ కార్యక్రమంలో పాఠశాల అకాడమిక్ డైరెక్టర్ దేవీదాస్,విద్యార్థులు ఉపాధ్యాయులు పాల్గొన్నారు.

## బాబూ జగ్జీవన్ రామ్ సేవలు చిరస్మరణీయం



ప్రజాపక్షం/నిర్మల్ టౌన్: స్వాతంత్ర్య సమరయోధుడు కేంద్ర మాజీ మంత్రి,దేశ మాజీ ఉపప్రధాని బాబూ జగ్జీవన్ రామ్ వర్ధంతి సందర్భంగా పురపాలక సంఘం కార్యాలయంలో మున్సిపల్ చైర్మన్ గండ్రత్ ఈశ్వర్,కౌన్సిల్ సభ్యులతో కలిసి,బాబూ జగ్జీవన్ చిత్ర పటానికి పూల మాలలు వేసి,నివాళులు అర్పించారు.అట్టడుగు వర్గాల అభివృద్ధి కోసం తన జీవితాన్ని త్యాగం చేసిన మహనీయుడని కొనియాడారు,దేశానికి ఆయన అందించిన సేవలు చిరస్మరణీయం అన్నారు.ఈ కార్యక్రమంలో కౌన్సిలర్లు,పూదరి రాజేశ్వర్,లక్కాకుల నరహరి,ఖాజా మజీదోద్దీన్,తులసి,నర్సాగౌడ్,ఏడిపెల్లి నరేందర్,కొండ శ్రీధర్ తదితరులు ఉన్నారు.

# చినుకు పడితే చిత్తడే.. రోడ్లన్నీ బురదమయం...



ప్రజాపక్షం / ఎండపల్లి : జగిత్యాల జిల్లా ఎండపల్లి మండలంలోని గుల్లకోట గ్రామంలోని వివిధ కాలనీలలో రోడ్లన్నీ బురద మయంగా మారి చినుకు పడితే నడవ లేని పరిస్థితికి చేరుకుంది, ఎండపల్లి మండలానికి సమీప గ్రామం అయిన గుల్లకోటలో రోడ్ల పరిస్థితి, పారిశుద్ధ్యం అధ్వాన్నంగా తయారైందని గ్రామస్తులు వాపోతున్నారు. అప్పటి పాలకులు రోడ్లకు శాశ్వత పరిష్కారం చేయక తాత్కాలికంగా పై పైన మట్టి పోసి చేతులు దులుపు కోవడంతో వర్షానికి బురద మయంగా మారి నిత్యం వివిధ పనుల నిమిత్తం దారిలో వెళ్లే వారికి చాలా ఇబ్బందిగా మారింది, కాలనిలో బాట సారులు, సమీపంలో నివసించే ప్రజల పరిస్థితి, పాఠశాల కు వెళ్ళే విద్యార్థుల పరిస్థితి చెప్పక్కర్లేదు, నీరు నిల్వ ఉండి బురద మయం కావడంతో దుర్వాసన వెద జల్లు తుందని రోడ్డు వెంబడి నడవాలంటే స్థానికులు నరక యాతన అనుభవిస్తున్నామని గ్రామస్థులు తెలిపారు. గ్రామంలోని ముదిరాజ్ కాలనీల్లో రోడ్డుపైన నీళ్ల నిలిచి బురద మయం కావడంతో తమ కాలనీ రహదారికి మరమ్మతులు చేపట్టాలని సమస్యను పరిష్కరించాలని కాలనీ వాసులు తాజా మాజీ పాలకులను నిలదీయడం పరిస్థితికి అద్దం పడుతుంది. ప్రత్యేక అధికారుల పాలనలో అయినా కనీసం మరమ్మతులు చేసి కాలనీల సమస్యలకు పరిష్కారం చూపాలని గ్రామస్తులు కోరుతున్నారు. ఇప్పటి కైన అధికారులు, ప్రజాప్రతినిధులు స్పందించి ఈ రోడ్డు లు మరమ్మతులు చేపట్టాలని, పారిశుధ్య సమస్యను పరిష్కరించాలని స్థానిక ప్రజలు కోరుతున్నారు.

## 'బదిలీపై వెళ్తున్న ఉపాధ్యాయులను ఘన సన్మానం



ప్రజాపక్షం/కాగజ్‌నగర్ రూరల్ : కాగజ్‌నగర్ మండలం ఎంపిపిఎస్ ఆరెగూడ పాఠశాలలో నందు 12 సంవత్సరాలు విద్యార్థులకు బోధించి సాధారణ బదిలీలలో వేరే ప్రాంతానికి వెళ్తున్న ఉపాధ్యాయులు కె.మానసని, డి. సరూపరాణి, సీహెచ్ అనూషలకు ఘనంగా వీడ్కోలు సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా తోటి ఉపాధ్యాయులు, గ్రామస్థులు, విద్యార్థుల తల్లిదండ్రులు పూల మాలలు వేసి సత్కరించారు. అయితే బదిలీపై వీరు పాఠశాల నుండి వెళ్తున్నారని తెలుసుకున్న విద్యార్థులు ఒక్కసారిగా ఉపాధ్యాయులను పట్టుకుని కంటతడి పెట్టారు. విద్యార్థులను బుజ్జగిస్తూ ఉపాధ్యాయులు సైతం భావోద్వేగానికి గురయ్యారు. 12 సంవత్సరాలుగా విద్యార్థులకి ఎంతో చక్కటి విద్యాబోధనతో పాటు పాఠశాల అభివృద్ధికి కృషిచేశారని గ్రామ ప్రజలు తెలిపారు. మా పిల్లలకు బ్యాక్స్, వాటర్ బాటిల్స్, బుక్స్, అంబ్రెల్లా, ఫుట్‌వేర్ ఇలా ఎన్నో విధాలుగా అవసరమైన వస్తువులను అందించి చక్కటి విద్యాబోధన చేసి మా విద్యార్థుల జీవితాలను ఎంత గానో చక్కదిద్దారని కొనియాడారు. ఈ కార్యక్రమంలో ఉపాధ్యాయులు పర్వ చంద్రశేఖర్, కొమ్ము లక్ష్మినారాయణ, విద్యార్థులు, విద్యార్థుల తల్లిదండ్రులు, గ్రామ ప్రజలు, ఉపాధ్యాయులు పాల్గొన్నారు.

## ఆదివాసీలు అన్ని రంగాలలో అభివృద్ధి చెందాలి



ప్రజాపక్షం/ఆసిఫాబాద్ : ఆదివాసిలు అన్ని రంగాల్లో అభివృద్ధి చెందాలని కొమురంభీం ఆసిఫాబాద్ జిల్లా ఎస్‌పి డివి. శ్రీనివాసరావు అన్నారు. జిల్లా పోలీస్ కార్యాలయంలో శనివారం ఆదివాసి నాయకులతో ఎస్‌పి ఆత్మీయ సమ్మేళనం నిర్వహించారు. ముందుగా వివిధ ఆదివాసి సంఘాల నాయకులను ఎస్‌పి శాలువాతో సన్మానించారు. అనంతరం ఆయన మాట్లాడుతూ ఆదివాసీలు విద్యపై దృష్టి సారించాలని, ఆదివాసి సంస్కృతి, సాంప్రదాయాలను కాపాడుకుంటూ భవిష్యత్ తరాలకు వాటిని అందించాలని అన్నారు. ఆదివాసి గ్రామాల్లోని యువత మత్తుపదార్థాలకు బానిస కాకుండా చూడాలని, భవిష్యత్ ప్రణాళిక రూపొందించుకొని యువత ముందుకు సాగాలని ఆకాంక్షించారు. గ్రామాల్లో ఏవైనా సమస్యలు ఉంటే శాంతియుతంగా పరిష్కరించుకోవాలని, సమస్యల పరిష్కారానికి పోలీసులను ఆశ్రయించాలని, ప్రజల రక్షణే ధ్యేయంగా పోలీస్ యంత్రాంగం పని చేస్తుందని తెలిపారు. గ్రామాల్లో అనుమానిత వ్యక్తులకు చోటు కల్పించవద్దని, శాంతి భద్రతల పరిరక్షణకు ప్రతి ఒక్కరు సహకరించాలని కోరారు. ఈ కార్యక్రమంలో ఆదివాసి సంఘాల నాయకులు, ఆసిఫాబాద్ డిఎస్‌పి సదయ్య, పోలీస్ అధికారులు, సిబ్బంది పాల్గొన్నారు.

## అన్ని సర్పాలు విషపూరిపూరితమైనవి కావు



ప్రజాపక్షం/కాసిపేట: భారతదేశంలో ఇప్పటివరకు 278 రకాల సర్పాలను ఉన్నాయని, అందులో 217 జాతులు విషపూరితము కానివి అని, మిగిలిన 61 జాతులు విషపూరితమైనవని స్నేక్ సొసైటీ సభ్యుడు యశ్వంత్, ఎఫ్‌డిఒ విజయ్ కుమార్ పేర్కొన్నారు. శనివారం కాసిపేట మండల కేంద్రంలో తెలంగాణ మోడల్ స్కూల్‌లో అటవీశాఖ అధికారులు, ఫ్రెండ్స్ ఆఫ్ స్నేక్ సొసైటీ ఆధ్వర్యంలో సర్పాలపై విద్యార్థులకు ప్రత్యేక అవగాహన కార్యక్రమం నిర్వహించారు. ఈ సందర్భంగా ఎఫ్‌డిఒ విజయ్ కుమార్ మాట్లాడుతూ సర్పాలు అంతరించిన యెడల రైతుల ధాన్యం పాడు చేసే ఎలుకలు, కీటకాల సంఖ్య పెరిగి ధాన్యం దిగుబడి తగ్గే అవకాశం ఉందని తెలిపారు. తెలంగాణలో సాధారణంగా నాలుగు రకాల విషపూరిత సర్పాలు మాత్రమే ఉన్నాయని, మనము తగు జాగ్రత్తలు తీసుకుంటే పాము కాటుకు దూరంగా ఉండవచ్చని తెలిపారు. ఇంటి పరిసరాలను శుభ్రంగా ఉంచాలని, శుభ్రంగా ఉన్న మన పరిసరాల దరిదాపుల్లోకి పాములు రావని సూచించారు. పాము కరిచినప్పుడు ఆ ప్రదేశం నందు కట్టుకట్టడం లాంటివి చేయకూడదని, నోటి ద్వారా ఆ ప్రాంతం నుండి రక్తాన్ని స్వీకరించడం వల్ల ఇద్దరికీ ప్రాణాపాయం ఉంటుందని, ఐస్ గడ్డలు, కరెంట్ షాక్ ఇవ్వడం లాంటివి చేయకూడదని, వీలైనంత తొందరగా ప్రథమ చికిత్స అనంతరం దగ్గరలోని హాస్పిటల్ తీసుకువెళ్లినట్లయితే ప్రాణాపాయం నుండి బయటపడవచ్చని అని సూచించారు. అనంతరం తెలంగాణ మోడల్ పాఠశాల ఆవరణలో వన మహోత్సవంలో భాగంగా ప్రిన్సిపల్ అందే నాగమల్లయ్యతో కలిసి చెట్లను నాటారు. ఈ కార్యక్రమంలో స్నేక్ సొసైటీ సభ్యుడు రాకేష్, అటవీశాఖ అధికారులు బి. ప్రవీణ్ నాయక్, గౌరీ శంకర్, ప్రభాకర్, శ్రీనివాస్, యుగేందర్, గణేష్, కళాశాల ప్రిన్సిపల్ అందే నాగమల్లయ్య, విద్యార్థులు పాల్గొన్నారు.

## అంగన్వాడీ కేంద్రంలో వన మహోత్సవం



ప్రజాపక్షం/గొల్లపల్లి: తెలంగాణలో ప్రభుత్వం చేపట్టిన 75వ వన మహోత్సవం కార్యక్రమంలో భాగంగా జగిత్యాల జిల్లా గొల్లపల్లి మండలం దమ్మన్నపేట అంగన్వాడీ కేంద్రం ఆవరణలో అంగన్వాడీ టీచర్ రజిత పిల్లలతో కలిసి జామ, అంగూరు మొక్కలను నాటారు. తదుపరి పిల్లలకు మొక్కల గురించి వివరించారు. మానవాళికి అటవీ సంపద ఎంతో అవసరం ఉందని, వృక్షో రక్షిత రక్షితః మొక్కలను పెట్టిన మనం వాటిని సంరక్షిస్తే అవి మనల్ని సంరక్షిస్తాయని దీంతో ఆరోగ్యం బాగా ఉండాలంటే మొక్కలకు ఎంతో ప్రాధాన్యత ఉందని ప్రతి ఒక్కరు కూడా తమ ఇంటి వద్ద మొక్కలు నాటి సంరక్షణ చేయాలని పిల్లలకు సూచించారు. ఈ కార్యక్రమంలో అంగన్వాడీ టీచర్ రజిత, ఆయా, పిల్లలు పాల్గొన్నారు.

## బాబు జగ్జీవన్ రామ్‌కు ఘన నివాళి



ప్రజాపక్షం/మంచిర్యాల : మంచిర్యాల జిల్లా కేంద్రంలోని అంబేద్కర్ చౌరస్తాలో డాక్టర్ బాబు జగ్జీవన్ రామ్ 39వ వర్ధంతిని పురస్కరించుకొని అంబేద్కర్ సంక్షేమ సంఘం మంచిర్యాల జిల్లా ఆధ్వర్యంలో పూలమాలలతో ఘనంగా నివాళులు అర్పించారు. ఈ సందర్భంగా దళిత సంఘాల నాయకులు మాట్లాడుతూ దేశ స్వాతంత్ర పోరాటంలో పాల్గొన్న సమరయోధుడని, గొప్ప సంఘసంస్కర్త అని, రాజకీయ వేత్త అని కొనియాడారు. డాక్టర్ బి.ఆర్ అంబేద్కర్ అందించిన భారత రాజ్యాంగంలోని ఫలాలను ఆర్థిక సామాజికంగా దళితులకు అందే విధంగా కృషి చేశాడని తెలిపారు. ఈ కార్యక్రమంలో జి. వెంకటేష్, ఎస్‌సి, ఎస్‌టి అట్రాసిటి మెంబర్ డాక్టర్ శరత్ బాబు, దుర్గ స్వామి, పాల్తెపు శంకర్, గోడిసెల దశరథం, చుంచు శంకర్ వర్మ, గోడిసెల రాజారాం, కుంటాల శంకర్, మోతే పోచం, సిరికొండ బోస్, గద్దం సత్యంలు పాల్గొన్నారు.

## జుక్కల్ ఎమ్మెల్యే జన్మదిన వేడుకలు

ప్రజాపక్షం/నిజాంసాగర్: జుక్కల్ నియోజకవర్గ ఎమ్మెల్యే తోట లక్ష్మీ కాంతారావు జన్మదిన వేడుకలను కాంగ్రెస్ శ్రేణులు, నాయకులు, కార్యకర్తలు శనివారం ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా నియోకవర్గ కాంగ్రెస్ నాయకులు, కార్యకర్తలు, యువకులు కేక్ కట్ చేసి పలు సామాజిక సేవా కార్యక్రమాల్లో పల్గొన్నారు. ప రత్యేకంగా తయారు చేసిన భారీ కేకులను ఎమ్మెల్యే చేత కట్ చేయించి గజమాలతో సన్మానించారు.దీంతో నియోజకవర్గ వ్యాప్తంగా పండగ వాతావరణం నెలకొంది. ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ సీనియర్ నాయకులు ప్రదీప్‌పటేల్, మండల కాంగ్రెస్ అధ్యక్షుడు మల్లికార్జున్, మహ్మద్‌నగర్ మండల కాంగ్రెస్ అధ్యక్షుడు రవీంధర్‌రెడ్డి, ఆకాష్‌కుమార్, ప్రజాపండరి, రమేష్, హనీష్, అజ్జర్, రాము రాథోడ్, నాయకులు, కార్యకర్తలు పాల్గొన్నారు.

## బోనాల జాతర పోస్టర్లు ఆవిష్కరించిన ఎంఎల్‌ఎ



ప్రజాపక్షం/ మంచిర్యాల : మంచిర్యాల పట్టణంలోని హమాలివాడలో ఉన్న కట్ట పోచమ్మ తల్లి ఆలయ వార్షికోత్సవం ఈనెల 17న జరగనుంది. ఈ సందర్భంగా నిర్వహించనున్న బోనాల జాతర వేడుకల పోస్టర్లను మంచిర్యాల ఎంఎల్‌ఎ కొక్కిరాల ప్రేమ్ సాగర్ రావు శనివారం ఆవిష్కరించారు. అనంతరం ఆయన మాట్లాడుతూ బోనాల జాతరలో భక్తులు పెద్దసంఖ్యలో పాల్గొని అమ్మవారి ఆశీస్సులు పొందాలని కోరారు. ఈ కార్యక్రమంలో మున్సిపల్ చైర్మన్ విప్లవయ్య, నిర్వాహకులు, కౌన్సిలర్ నల్ల శంకర్ పాల్గొన్నారు.

**మాతా శిశు ఆసుపత్రి సందర్శన..**

మంచిర్యాల జిల్లా కేంద్రంలోని గోదావరి రోడ్ లో ఉన్న మాతా శిశు ఆసుపత్రిని ఎంఎల్‌ఎ ప్రేమ్ సాగర్ రావు శనివారం సందర్శించారు. ఈ సందర్భంగా ఆసుపత్రిలో అందిస్తున్న వైద్య సేవలను పర్యవేక్షించారు. వైద్యులతో సమీక్ష సమావేశం నిర్వహించి ఆసుపత్రికి వచ్చే వారికి నాణ్యమైన వైద్య సేవలు అందించాలని సూచించారు.